# పత్రికా ప్రకటన

**తేది:01.07.2022**

ద్రావిడ విశ్వవిద్యాలయం కన్నడ విభాగం, లండన్ బసవ ఇంటర్నేషన్ ఫౌండేషన్, బెంగళూరు ఆల్ ఇండియా శరన సాహిత్య పరిషత్ సంయుక్త ఆధ్వర్వంలో "సమసమాజ కల్పన – 12వ శతాబ్దపు వచనకారులు" అన్న అంశంపై ద్రావిడ విశ్వవిద్యాలయంలో ఒక్క రోజు కాన్ఫరెన్స్‌ను నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్‌కు జనరల్ సెక్రటరీగా లండన్ బసవ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ కె.వి.నాగరాజుమూర్తి వ్యవహరించగా.. సెక్రటరీ కన్వీనర్ హెడ్‌గా వర్సిటీ కన్నడ విభాగం ఆచార్యులు కె.శారద వ్యవహరించారు.

ఈ కాన్ఫరెన్స్ సందర్భంగా వర్సిటీ ఎమెనో భవనంలో నిర్వహించిన ప్రారంభ సమావేశంలో వర్సిటీ వైస్–ఛాన్సలర్ **ఆచార్య తుమ్మల రామకృష్ణ** గారు మాట్లాడుతూ... కన్నడ సాహిత్యం సంస్కృతికి కన్నడ ప్రజలు ఇస్తున్న గౌరవం ఎన్నటికి మరువలేనిదని అన్నారు. సాహిత్యం ప్రజా జీవితాన్ని అంటిపెట్టుకుని ఉన్నంత కాలం సజీవంగానే ఉంటుందని అన్నారు. ఎంతో మంది రచయితలు, కవులు ఉన్నప్పటికీ వీరందరికీ వచన సాహిత్యం వేసిన పునాదే ఈనాటికీ కనపడుతుందని అన్నారు. జీవితాన్ని నిర్వచించలేం.. అలా సాహిత్యాన్ని కూడా నిర్వచించలేమని.. కానీ ఆ నిర్వచనాలే జీవితాన్ని, సాహిత్యాన్ని ముందుకు తీసుకెళ్ళడానికి ఉపయోగపడుతుందని అన్నారు. ఈ విధంగా ఈనాటి సమాజాన్ని ముందుకు తీసుకెళ్ళటానికి వచన సాహిత్యం ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. భారతదేశం సంక్లిష్టమైన దేశమని, ఈ సంక్లిష్టతను అర్థం చేసుకోవడానికి వచన సాహిత్యం ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. ఈనాటి కవులు, రచయితలు, పరిశోధకులు వచన సాహిత్య స్ఫూర్తిని కొనసాగించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

అఖిల భారత శరన సాహిత్య పరిషత్ అడ్వైజర్ **డా.గూరా చెన్నబసప్ప** గారు మాట్లాడుతూ... స్వాతంత్ర్యానంతరం ఎంతో మంది ఈ దేశంలో సమానత్వం కోసం కృషి చేశారని, కానీ 75 సంవత్సరాల అనంతరం కూడా ఆ సమానత్వాన్ని మనం చూడలేకపోతున్నామని అన్నారు. దీనికి కారణం ఈనాడు మనం చూస్తున్న రాజకీయ వ్యవస్థ, రాజకీయాలకు అతీతంగా సమాజంలోని మనుషులందరూ సమానత్వం కోసం వచన సాహిత్య దృష్టితో కృషి చేయాలని పేర్కొన్నారు. 12వ శతాబ్దంలోనే వచన సాహిత్యం సమానత్వం కోసం కృషి చేసిందని పేర్కొన్నారు.

ప్రత్యేక ఉపన్యాసకులు కర్ణాటక ప్రభుత్వం కన్నడ డెవలప్‌మెంట్ అథారిటీ మాజీ అధ్యక్షులు **ఆచార్య ఎస్.జి.సిద్ధరామయ్య** గారు మాట్లాడుతూ... భారతదేశంలోని అసమానతలకు కారణం వర్ణ వ్యవస్థ అనిఅన్నారు. వర్ణ వ్యవస్థ అంతరించకుండా సమానత్వం సాధించడం అసాధ్యమని అన్నారు. స్వాతంత్ర్యానికి ముందుకాలం నుంచి డా.బి.ఆర్.అంబేద్కర్ కుల వ్యవస్థ నిర్మూలనకు విశేషమైన కృషి చేశారన్నారు. సమాజంలో కుల వ్యవస్థే అన్ని అంతరాలకు కారణమని, కుల వ్యవస్థ అంతరిస్తేనే అంతరాలు అంతమవుతాయని అన్నారు. వచన సాహిత్యం నిత్య జీవితంలో అనేక అంతరాలను మార్పుగా కృషి చేస్తుందని పేర్కొన్నారు.

ప్రత్యేక ఉపన్యాసకులు ప్రముఖ క్రిటిక్, కవి **ఆచార్య చంద్రశేఖర్ నంగిలి** గారు మాట్లాడుతూ... మార్క్స్ ఆదిమ సమాజం గురించి.. ఆదిమ సమాజంలో మానవుడు స్వతంత్రంగా జీవించేవాడని, ఆధునిక సమాజంలో వర్గ దృక్పథంతో దోపిడీ జరుగుతుందని ఈ దోపిడీ అంతరించి వర్గహిత సమాజం రావాలని, ఇది వచన సాహిత్యం వల్లే సాధ్యమని తెలిపారు.

అనంతరం సాయంత్రం 3.00 గంటలకు వర్సిటీ శ్రీ కందుకూరి వీరేశలింగంపంతులు ఆడిటోరియంలో బెంగళూరు రంగభారతి, కడలి టీం వచన పఠన కార్యక్రమాన్ని చేపట్టారు. అదేవిధంగా 3.30 గంటలకు వచన రూపక డ్యాన్స్ కార్యక్రమాన్ని బెంగళూరు భవానీ వల్లభ టీమ్‌చే ప్రదర్శించారు. అదేవిధంగా ప్రయోగన టీమ్‌చే శివరాత్రి నాటకాన్ని ప్రదర్శించారు. దీంతో పాటు బెంగళూరు అల్లాం కలషాలే వారిచే చేపట్టిన జానపద నృత్యాలు అందర్నీ అలరించాయి.

ఈ కార్యక్రమంలో వర్సిటీ పీఠాధిపతులు, శాఖాధిపతులు, బోధన బోధనేతర సిబ్బంది, పరిశోధక విద్యార్థులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

– డా.పి.మురళీకృష్ణారెడ్డి, పిఆర్ఓ, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం


Basava International Foundation,
All India Sharana Sahithya Parishath,
In Collaboration With
Department of Kannada Language & Translation Studies Dravidian University,
One Day Conference on
The Idea of Egalitarianism in the 12th Century
Date : 01.07.2022, Friday
Time : 11.30 am
Dravidian University
Welcome








Basava International Foundation,
All India Sharana Sahithya Parishath,
In Collaboration With
Department of Kannada Language & Translation Studies Dravidian University,
One Day Conference on
The Idea of Egalitarianism in the 12th Century
Date : 01.07.2022, Friday
Time : 11.30 am
Welcome

